ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 202 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 30 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## దీపావళి వేడుకలకు ముస్తాబవుతున్న అయోధ్య

### ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏర్పాట్లు



లక్నో, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు



మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు
దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది. సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉ ంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు ..మిగతా 2లో

## తెలంగాణ పోలీసులకు దీపావళి శుభవార్త

### సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లు విడుదల




హైదరాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లను మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టిల ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇంతకాలం పోలీసు సిబ్బందికి సరెండర్ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది.



## 70 ఏళ్లు పైబడ్డ వారికి
# ఆయుష్మాన్ భారత్

### పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
### ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందుబాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద డే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ–విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారూ ఈ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ధి పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు ..మిగతా 2లో




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సత్యం శ్రీరంగం

## రాష్ట్రంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి,అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం) నగర శివారులోని జన్వాడ ఫామ్ హౌస్‌పై మాజీ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డాక్టర్ సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... కేటీఆర్ వారి ఎమ్మెల్యేలు జన్వాడ ఫామ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేశారు. వారేమో గృహ ప్రవేశం అంటున్నారు, ఈ రెండింటిలో ఏది నిజమని వారు ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో క్యాసినో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ ఆరోపణ మీద వచ్చినప్పుడు ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని, డ్రగ్స్ మాఫియాతో కుమ్మకై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి, కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబంతో పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ను నియంత్రిస్తుంటే కేటీఆర్ అండ్ టీమ్ దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫామ్ హౌస్ సోదాలో దొరికిన కేటీఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను విచారణ చేయాలని కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే ..మిగతా 2లో

## విద్యుత్ భారం పడకుండా కాపాడారు



### ఈఆర్సీకి కేటీఆర్ కృతజ్ఞతలు

హైదరాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి ఈఆర్సీ తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది నెలల కాలంలోనే 18500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని కేటీఆర్ అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించామని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించలిగామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్నిను ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు. విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించి నందుకు ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులు మనోహర్ రాజు, కృష్ణయ్యకు తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుంచి పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### నవంబర్ 2న స్వామి వారి రథోత్సవం.. పది రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు



ఆలయంలో కొలువు దిగిన పాగుంట శ్రీవెంకటేశ్వర స్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు వెంకన్న స్వామి బ్రహ్మోత్సవానికి వేళైంది. కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. ఇందుకోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జాతర ప్రాంగణంలో గుడారాలు వెలిశాయి. బ్రహ్మోత్సవాలకు తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. తొలిరోజు విష్ణు సహస్రస్తోత్ర నామపారాయణం, కల్యాణోత్సవం, ప్రభోత్సవం, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ఇప్పటికే వివిధ రకాల అంగళ్లు వెలిశాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా ఆటల ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. జాయింట్ వీల్, బ్రేక్ డ్యాన్స్ ..మిగతా 2లో



## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇంజనీరింగ్, లా కాలేజీల మంజూరు

### డాక్టర్ జి చిన్నారెడ్డి

మహబూబ్ నగర్, అక్టోబర్ 29 ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇంజనీరింగ్, లా కాలేజీలు మంజూరు అయినట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విద్యాభివృద్ధికి ఎంతో మేలు చేకూరుతుందని చిన్నారెడ్డి అన్నారు.విద్యా రంగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిందని,విద్యా రంగం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంకా పురోగతి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో దోహదం చేస్తుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గ సహచరులకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.విద్యపరంగా వెనుకబడిన పాలమూరు జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాఖా కొడంగల్ నియోజకవర్గంలో ఇటీవల పాలిటెక్నిక్, ..మిగతా 2లో

# పెండింగ్‌లో ఉన్న 265 కోట్ల ట్రైకార్ నిధులను వెంటనే విడుదల చేయాలి




కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తున్న గిరిజన సమాఖ్య ప్రతినిధులు



జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డికి తమ సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న గిరిజన సమాఖ్య ప్రతినిధులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సమస్యలపై నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు . అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 265 కోట్ల రూపాయలు 32,122 మంది లబ్ధిదారులకు గిరిజన కార్పొరేషన్ ట్రై కార్ నిధులు పెండింగ్ లో ఉన్నాయని గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని తద్వారా గిరిజనులు ప్రభుత్వం తరఫున వచ్చే బ్యాంకు లోన్లు సబ్సిడీలకు నాలుగు సంవత్సరాల నుంచి దూరమయ్యారని అనంతరం ఆ ప్రభుత్వం మారి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇప్పుడున్న ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలని నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి యాక్షన్ ప్లాన్ లేనందున గిరిజనులు ఎంతో నష్టపోయారని వెంటనే నూతన యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు..... కేంద్ర ప్రభుత్వం గిరిజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. తాండాలు, గూడెంలలో నివసిస్తున్న పేద గిరిజనులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి ఇబ్బందులు పరిష్కారానికి సబ్సిడీ రుణాలు ఎంతో ఉపయోగపడతాయని తద్వారా గ్రామాలలో స్వయం ఉపాధి చేసుకొని బతకడానికి అవకాశం ఉంటుందని సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి యాక్షన్ ప్లాన్ ప్రకటించి , పెండింగ్ ట్రైకార్ 265 కోట్ల సబ్సిడీ రుణాల నిధులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఏ , రాజు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు గూగులోత్ శంకర్ నాయక్, రమావత్ చత్రు నాయక్, జిల్లా నాయకులు వద్యా శంకర్ నాయక్, మూడావత్ లోక్యా నాయక్,సరిలాల్ నాయక్, జాజాల అంజయ్య, సారయ్య, రవి నాయక్, తిరుపతి నాయక్, టీక్య నాయక్, కిషన్ నాయక్, నవీన్ నాయక్,శ్రీలత, భారతి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో పనిచేస్తున్న వైద్యులతో సమావేశ మైన కలెక్టర్ సంతోష్

## వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ వైద్యులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధి కారులతో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ధరూర్ మండలం ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల సంబంధిత వైద్యాధికాలతో సమీక్షించారు. ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఉప్పేర వైద్యాధికారికి షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. మరణాలకు ముఖ్య కారణం రక్తహీనత, రవాణా సదుపాయం లేకపోవడం వల్ల సంభవించినట్లు డాక్టర్లు కలెక్టర్ కు తెలియజేశారు. హైరిస్క్ కేసులను నిర్లక్ష్యం వహించకుండా వెంటనే ఉన్నత ఆసుపత్రికి రెఫర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంబిబిఎస్ డాక్టర్ల కొరత కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని, ఇందుకు అవసరమైన వైద్య అధికారుల నియామకాలు వెంటనే చేపట్టాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు ఇచ్చారు. అత్యవసర సమయాలలో అంబులెన్స్ లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సమయానుకూలంగా వైద్య సలహాలతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రసన్న రాణి, గైనకాలజిస్ట్ దమయంతి, ప్రైవేటు ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఖండిద్దాం

**సీఐటీయూ సీనియర్ నాయకులు బీఎన్ సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

కూకట్‌పల్లి,అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం) బాలానగర్ లో పారిశ్రామిక ప్రాంతంలోని నర్సాపూర్ చౌరస్తా లో సీఐటీయూ ఆధ్వర్యంలో క్యూబా దేశానికి సంఘీభావంగా మంగళవారం సీఐటీయు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ప్లకార్డ్ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు సీనియర్ నాయకులు బీఎన్ సుదర్శన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆర్థిక దిగ్బంధనానికి ముగింపు పలకాలనే తీర్మానాన్ని అత్యధిక మెజార్టీతో ఆమోదించింది. ఈ మేరకు గత 63 సంవత్సరాలుగా దిగ్బంధనం వల్ల క్యూబా ఆర్థికంగా 164.14 బిలియన్ డాలర్లను నష్టపోయిందని తెలిపారు. ద్రవయోల్బణం రీత్యా చూస్తే ఇది మొత్తం 1.499 ట్రిలియన్ డాలర్లు ట్రంపు అధికారంలో ఉన్నప్పుడు అమెరికన్లు క్యూబా కు ప్రయాణించడానికి అడ్డంకులు కల్పిస్తూ అనేక కొత్త కొత్త నిబంధనలు జారీ చేసిందని, అవే ఆంక్షలు, నిబంధనలు అమెరికా అధ్యక్షుడు జోబైడెను పరిపాలనలో కూడా కొనసాగుతున్నాయన్నారు. ఈ నిబంధనల కారణంగా దిగుమతులు తగ్గిపోయాయని, అమెరికా, క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తున్నందున, ఇది క్యూబా ఆర్థిక బ్యాంకింగ్ లావా దేవీలు, విదేశీ వాణిజ్యం, ఆదాయం వనరులు, ఎనర్జీ మరియు క్రెడిట్ లావా దేవీలకు తీవ్ర అవరోధం మారిందన్నారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం మరియు వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు మరియు పరిమితులను అమలు చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న వ్యవసాయం యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం, నూనెలు మరియు లూబ్రికెట్ల కొరత, ఎరువులు, పురుగు మందుల కొరత టన్నులకొద్దీ ఉత్పత్తులను శితిలికరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాలవల్ల ఆహార ఉత్పత్తి తగ్గింది. క్యూబా దేశాన్ని కాపాడుకోవడం కార్మిక వర్గంపై దేశ ప్రజలపై ఉన్నదన్నారు. కరోనా లాంటి విపత్తు కాలంలో అతి చిన్న దేశమైన క్యూబా 52 దేశాలకు వారి దేశాల నుండి వైద్యులు వెళ్లి కరోనాతో పోరాడి ఎంతో మంది కరోనాతో పోరాడుతున్న వారిని కాపాడిన గొప్ప మనసున్న దేశంగా నిలిచిందని, అలాంటి దేశంపై అమెరికా సామ్రాజ్యవాదం నిర్బంధాన్ని ముగింపు పలకాలని ఐక్య రాజ్యసమితిలో తీర్మానం జరిగేలా సంఘీభావంగా ప్రపంచ దేశాలు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమిత్ కెపాసిటర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేష్, లక్ష్మి, సబిత, నాని, వనిత, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇంజనీరింగ్, లా కాలేజీల మంజూరు

మొదటి పేజీ తరువాయి...

ఇంజనీరింగ్,మెడికల్,నర్సింగ్,డిగ్రీ, జూనియర్ కాలేజీలకు శంకుస్థాపన చేయగా, తాజాగా పాలమూరులో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) ఏర్పాటు చేసేందుకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పాలమూరు వర్సిటీ పరిధిలో త్వరలో లా,ఇంజనీరింగ్ కాలేజీలు కూడా ఏర్పాటు కానుండటం విశేషం.

## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

మొదటి పేజీ తరువాయి...

చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబంధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపించుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజలు వణికిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహాయత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.



## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలి

**విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిన నారాయణ పాఠశాలల యాజమాన్యం**

కూకట్‌పల్లి,అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం)విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కూకట్‌పల్లి జోన్ నారాయణ పాఠశాలల యాజమాన్యం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కే.పీ, లింగంపల్లి, బీరంగూడ, కె.పి, మదీనగూడ, ఎన్.పీ.ఎస్, ఈ.వి.ఎన్ శాఖలు పాల్గొన్నాయి. ఆట పోటీలలో విద్యార్థులు పోటీపడి వివిధ రకాల ఆట పోటీలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల కూకట్‌పల్లి జోన్ ఏ.జీ.ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగానే కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీ.జీ.ఎం గోపాల్ రెడ్డి, ఆర్.ఐ లు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ ఏ.వో లు, పి.ఈ.టి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డ్రైనర్‌తో చేపట్టనున్న సర్వే పనులను ప్రారంభించి పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## గద్వాల మున్సిపాలిటీలో డిజిటల్ మాస్టర్ సర్వే: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం)జిల్లాలో గద్వాల్ మున్సిపల్ పరిధిలో డ్రోన్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ ను మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవులు, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా, మున్సిపాలిటీ సమస్యలు లేకుండా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని అన్నారు. భవిష్యత్ తరాలకు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచడమే లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా %+×ూ% ఆధారిత ప్రణాళిక కోసం ఎంపికైన తెలంగాణలోని 20 మున్సిపాలిటీలలో ఒకటైన గద్వాల మున్సిపాలిటీలో డిజిటల్ మాస్టర్ సర్వే చేయడం కోసం సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. గద్వాల్ మున్సిపాలిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేను లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సహాయంతో పూర్తిగా వివరాలతో తయారుచేస్తున్నామని అన్నారు. ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు. డ్రోన్ సర్వేల ద్వారా సేకరించిన ఖచ్చితమైన మ్యాపింగ్ తో భవనాలు, రహదారులు, నీటి వనరులు, పార్కులు, మురుగు వ్యవస్థలు వంటి మౌలిక వసతుల స్థితిని పరిశీలించి, వాటి నిర్వహణ,అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించవచ్చని అన్నారు. కంప్యూటర్లో డ్రోన్ సర్వే పద్ధతులను పరిశీలించారు. డ్రోన్ ఎలా పని చేస్తుందో, మునిసిపాలిటీని మొత్తం స్థలాన్ని ఎలా కవర్ చేస్తుందో, ఆ డేటాను ఎలా ప్రాసెస్ చేస్తారో, డ్రోన్ సర్వేలో అందులో ఉన్న సమాచారాన్ని ఎలా వినియోగించాలో వివరంగా తెలుసుకున్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో గద్వాల్ పట్టణం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీపీ అడిషనల్ డైరెక్టర్ రమేశ్‌బాబు,మున్సిపల్ కమిషనర్ దశరథ్,టౌన్ ప్లానింగ్ అదికారి కుర్మన్న, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు,డీటీపీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది

మొదటి పేజీ తరువాయి...

తప్పు ఒప్పు అకుంటే పొరపాటని అన్నారు. కేటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. గతంలో ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేలను పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.



జాతరకు వస్తా బవుతున్న ఆలయ ప్రాంగణం

## నేటి నుంచి పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి...

ఇతర ఆటలకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అమావాస్య రోజున నిర్వహించనున్న స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. స్వామివారికి దాసంగాలు సమర్పించేందుకు గ్రామస్తులు సన్నద్ధమవుతున్నారు

**బ్రహ్మోత్సవాల వివరాలు....**

కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురంలో కొలువుదీరిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 30న స్వామి వారికి అంకురారోపణము, అక్టోబర్ 31న ఉదయం సుప్రబాత సేవ,ద్వజారోహణం సాయంత్రం విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణం, ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. నవంబర్ 1న శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం, సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం, కార్తీక శుద్ధ పాడ్యమి నవంబర్ 2న సాయంత్రం ఆరు గంటలకు స్వామి వారి రథోత్సవం, విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణము, నవంబర్ 3న ఉదయం 5 గంటలకు సుప్రబాతసేవ, ఉదయం 10 గంటల నుండి నిత్య హోమం, మహా పూర్ణహుతి, చక్రస్నానం, సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**ప్రత్యేక బస్సులు..**

పాగుంట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు గద్వాల ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.

**ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు..**

ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాగుంట వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారంతో ప్రారంభం కానున్నాయి. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు.

## దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

మొదటి పేజీ తరువాయి...

మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు. 15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బీజేపీ నాయకులు కోరని బిక్షపతి, మూల శ్రీనివాస్ గౌడ్‌లకు శ్రద్ధాంజలి ఘటించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నాయకులు


కోరని బిక్షపతి , మూల శ్రీనివాస్ గౌడ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహారెడ్డి, నాయకులు


శ్రద్ధాంజలి ఘటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు టి అంజన్ కుమార్ గౌడ్, వై శ్రీధర్ తదితరులు

బుద్వేల్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): బుద్వేల్‌లో మొదటినుంచి బీజేపీ పార్టీకి పనిచేసిన కోరని బిక్షపతి, మూల శ్రీనివాస్ గౌడ్ ల మరణం పార్టీకి తీరని లోటని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన కోరని బిక్షపతి , 12వ తేదీన మూల శ్రీనివాస్ గౌడ్ లు మరణించడంతో రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గుంజ బాబురావు అధ్యక్షతన మంగళవారం బుద్వేల్ లోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో సంతాప సభ ఏర్పాటు చేశారు. పార్టీ ముద్దు బిడ్డలు బుద్వేల్ వాస్తవ్యులు దళిత మోర్చా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కోరని బిక్షపతి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ లు ఈ నెలలోనే అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, ఇరు కుటుంభ సభ్యులు పాల్గొన్నారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిక్షపతి, శ్రీనివాస్ గౌడ్ పార్టీ కి చేసిన సేవల గురించి గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలను మర్చిపోలేనివి అని పార్టీ మంచి కార్యకర్తలను కోల్పోయిందన్నారు. శ్రీనివాస్ గౌడ్ లాంటి కార్యకర్త ను కోల్పోవడం పార్టీకి ఎంతో నష్టం అని పార్టీ వారి కుటుంబాలను అన్ని విధములుగా ఆదుకుంటుందన్నారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సబ్యులకు దేవుడు మనో ధైర్యాన్ని ప్రసాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, మొంద్ర సంగీత గౌరీ శంకర్, నాయకులు టీ. అంజన్ కుమార్ గౌడ్ , బుక్క వేణుగోపాల్, వై శ్రీధర్, నా రగూడెం మల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి , ఎం కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి , పి.మల్లేష్ యాదవ్, కాడెం సుధాకర్ , రాచురి రాజశేఖర్, కోరని సదానందం , డి సత్యనారాయణ ముదిరాజ్, లోహిత్ రెడ్డి , బి.కుమార్, వెంకటేష్, చంద్ర మౌళి , షాబాద విజయ కుమార్ , విక్రమ్ చారి, కోరని క్రాంతి, బండారి బాలకృష్ణ , సందీప్ ముదిరాజ్, ఆర్ రాకేష్ గౌడ్, రాఘవేంద్ర చారి, మల్లేష్ చారి, జి పద్మావతి , సరిత రెడ్డి, జి.రాజ్ కుమార్, సూరెడ్డి వినయ్ రెడ్డి, మాగని శివ, శత్రజ్ఞ పాల్గొన్నారు.


హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ రాజిరెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థి సంఘం ప్రతినిధులు

## వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డిని సన్మానించిన విద్యార్థి సంఘం నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ నూతన ఉపకులపతిగా నియమితులైన రాజిరెడ్డిని యూనివర్సిటీ విద్యార్థి సంఘం ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. యూనివర్సిటీలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, అనిల్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,సంగారెడ్డి, రాకేష్, సాయికిరణ్ , ఇతర విద్యార్థులు పలు సమస్యలపై ఉప కులపతి తో చర్చించడం జరిగింది వీసీ డాక్టర్ రాజిరెడ్డి సానుకూలంగా స్పందించారని విద్యార్థి నాయకుడు సంగారెడ్డి తెలిపారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు


మద్యం బాటిళ్లు

## అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకస్మిక తనిఖీలు



ఏసిపి తుల శ్రీనివాస్

బుద్వేల్, అక్టోబరు 29(ప్రభాత ఉదయం): సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు వందమంది పోలీసులతో మంగళవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా ఏసీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, బస్తీలలో ఎక్కడైనా గాంజా తో పాటు ఏదైనా మత్తు పదార్థాలు తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వందమంది పోలీస్ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో ఇల్లీగల్‌గా మద్యం అమ్ముతున్న దుకాణం పై తనిఖీలు నిర్వహించారు. అందులో దాదాపుగా రెండున్నర లీటర్ల మద్యం తో పాటు 11 నంబర్ ప్లేట్ లేని వాహనాలని సీజ్ చేశారు. 15 వాహనాలకి ఎలాంటి పత్రాలు లేక పోవడాన్ని గమనించి దర్యాప్తు చేస్తున్నారు. ఎలాంటి పత్రాలు లేని బైకులను కూడా పత్రాలు లేకపోతే కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని ఏసీ పి శ్రీనివాస్ తెలిపారు. 16 మంది రౌడీ షీటర్ల ఇళ్ల పైన కూడా రైడ్ నిర్వహించి ఏవైనా ఇల్లీగల్ యాక్టివిటీ కి సంబంధించి ఇంట్లో ఉన్నావా అని కోణంలో తనిఖీలు నిర్వహించారు. వారికి కూడా ఎలాంటి అవాంఛిన సంఘటనలలో ఎలాంటి ఇల్లీగల్ కి సంబంధించిన కార్యక్రమాలలో పాల్గొనవద్దని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఓ పాన్ షాప్ పై కూడా రైడ్ చేస్తే అందులో కూడా ఇల్లీగల్ కి సంబంధించిన సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. దానితోపాటు పలు అనుమతి లేని గుట్కాలను కూడా సీజ్ చేసి కేసు నమోదు చేశారు.



## శివరాంపల్లి నేతాజీ యువజన సంఘం నూతన కార్యవర్గం

### శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సన్నీ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 28 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సదాల సన్నీ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం యూత్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దల సమక్షంలో సదాల సన్నీ రెడ్డిని యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా పిట్టల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల సూర్య చరణ్ రెడ్డి , కోశాధికారిగా పడమటి త్రిభువన్ రెడ్డి, సహాయ కోశాధికారిగా నిశాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సాంబ జగదీష్ యాదవ్, జెల్లా మనోజ్ యాదవ్, సదాల సాయిరాం రెడ్డి, రామోజీరావు, పిట్టల సాయి ముదిరాజ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సదాల సన్నీ రెడ్డి మాట్లాడుతూ.... శివరాంపల్లి అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేసి శివరాంపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శివరాంపల్లి లో జరిగే పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.


బ్రదర్ మాథ్యూస్‌కు స్వాగతం పలుకుతున్న చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్ల కమిటీ సభ్యులు

## మొయినాబాద్‌లో ఘనంగా క్రైస్తవ ఉజ్జీవ సభ

### బైబిల్ సందేశాలను అందజేసిన గుంటూరు కృప మినిస్ట్రీస్‌కు చెందిన బ్రదర్ మాథ్యూస్

బుద్వేల్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్ల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మొయినాబాద్ పెద్దమంగళారం లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో క్రైస్తవ ఉజ్జీవ సభ ఘనంగా జరిగింది. చేవెళ్ల నియోజకవర్గం పాస్టర్ల కమిటీ అధ్యక్షులు బ్రదర్ పి అబ్రహాం, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎం ఎం సామ్యూల్ ల ఆధ్వర్యంలో ఈ ప్రార్థన సమావేశాలు జరిగాయి. ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు సేవకుల సదస్సు జరిగింది. సాయంత్రం 6:30 గంటల నుంచి తొమ్మిది గంటల వరకు సువార్త సభ నిర్వహించారు. ఈ రెండు సభలలో గుంటూరు కృప మినిస్ట్రీస్ కు చెందిన బ్రదర్ మాథ్యూస్ బైబిల్ సందేశాలలో అందజేశారు. యేసయ్య మార్గంలో జీవిస్తున్న వారు ఆయన వాక్యానుసారంగా నడుచుకోవాలన్నారు. ఏసుప్రభువు చూపిన ప్రేమ, దయ, కరుణ లను ప్రతి ఒక్కరికి పంచాలన్నారు. క్రైస్తవులైన వారు నడుచుకుంటున్న విధానాన్ని చూసి అనేకులు ఆకర్షింపబడేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో రెవరెండ్ ఎం.డానియల్, బ్రదర్ ఎం.జేమ్స్, బ్రదర్ పి పురుషోత్తం, రెవరెండ్ వి. దానియేలు, రెవరెండ్ ఎం. సంజీవ రావు, రెవరెండ్ జి. సామ్యూల్, రెవరెండ్ డి జయాకర్, రెవరెండ్ ఎం డి జహంగీర్, రెవరెండ్ ఎస్ లింగం, రెవరెండ్ డి రాజేందర్, రెవరెండ్ వై రమేష్ లు పాల్గొన్నారు. ఈ ప్రార్థన సమావేశాలకు చేవెళ్ల నియోజకవర్గం తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పలువురు క్రైస్తవ సంఘ కాపరులు, విశ్వాసులు పాల్గొన్నారు

## ఎం బుక్‌లో మెజర్మెంట్ నోట్ చేయడానికి రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన గోషామహల్ ఏఈ వెంకోబ

బుద్వేల్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో ఓ కాంట్రాక్టర్ చేసిన పనికి మెజర్మెంట్ బుక్ లో రాయడానికి అప్పట్లో అక్కడ ఏఈ గా పనిచేస్తూ ప్రస్తుతం గోశా మహల్‌లో ఏఈగా ఉన్న వెంకోబా రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఈ సంఘటన అబిడ్స్ లో జరిగింది.


ఏసీబీ కి పట్టుబడిన గోషామహల్ ఏఈ వెంకోబా

## వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు ధన్యవాదాలు

### ఉద్యోగ నేత ఎం. శ్రీనివాస్ యాదవ్

బుద్వేల్, అక్టోబరు29(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో డాక్టర్ అల్దాస్ జానయ్య వైస్ ఛాన్స లర్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారని వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మొదటగా యూనివర్సిటీ లో బస్సు సౌకర్యము లేద కాబట్టి యూనివర్సిటీ బస్సును ఏఆర్ఐ దగ్గర నుండి ఆరాంఘర్ , కాలేజీ గేట్ ద్వారా పరిపాలన భవనానికి బస్సు సౌకర్యం మూడు సార్లు (దఫాలుగా) వేయడం జరిగిందన్నారు. . పేద వర్గాలకు అందని ద్రాక్షగా ఉన్న అగ్రికల్చర్ బీఎస్సీ సీట్లను పేద వర్గాలకు అందే విధంగా 10 లక్షలు గా ఉన్న ఫీజును ఐదు లక్షలకు తగ్గించి రెండు వందల సీట్లను పెంచినందుకు అగ్రికల్చర్ యూనివర్సిటీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. హెల్త్ సెంటర్ లో ఉద్యోగులకు మాత్రమే ట్రీట్మెంట్ సౌకర్యం ఉండేదని, ఇప్పుడు ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు , పెన్షనర్ లకు వారి కుటుంబ సభ్యులకు సౌకర్యం కల్పించడం ఉద్యోగులు పెన్షనర్స్ ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి మంచి నిర్ణయాలు తీసుకున్న వైస్ ఛాన్స లర్ కు నాన్ టీచింగ్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.


రోడ్డు పక్కన ఉన్న వారిపై దూసుకు వెళ్లిన కారు..



ప్రమాదానికి కారణమైన కారు

## రోడ్డు పక్కన నిలిచున్న వారిపైకి దూసుకు వెళ్లిన కారు నలుగురికి గాయాలు

బుద్వేల్, అక్టోబర్ 29 (ప్రభాత ఉదయం): రోడ్డు పక్కన చేపలు విక్రయిస్తున్న దుకాణం పైకి మంగళవారం సాయంత్రం ఏపీ09 సి జే 6635 నెంబర్ కారు దూసుకెల్లడంతో నలుగురు గాయపడ్డారు. వారిలో ఓ చిన్నారికి రెండు కాళ్ళకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ కూడా 16 షెటర్ల నుంచి జనప్రియ వైపు వెళుతున్న దారి స్మశాన వాటిక గేటు వద్ద చేపలు అమ్ముతున్నారు. ఆ పక్కనే బాణసంచా దుకాణం ఉంది. ఏపీ 09 సి జే 6635 నెంబర్ కారు లో 16 సెంటర్ల నుంచి జనప్రియ వైపు వెళుతున్న వ్యక్తి కారు తో చేపలు విక్రయిస్తున్న వారిపై దూసుకు వెళ్ళాడు . ఆ సమయంలో అక్కడ నిలబడ్డ వారికి గాయాలైనాయి. కారును స్థానికులు పోలీసులకు అప్పగించారు. గాయపడ్డ వారి వివరాలు తెలియ. రాలేదు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన కొత్తకోట యువకుడు పవన్ కళ్యాణ్

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న పవన్ కళ్యాణ్

### పవన్ కళ్యాణ్ ను అభినందించిన బిజెపి నాయకుడు కొమ్ము భరత్ భూషణ్


కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకుంటున్న పవన్ కళ్యాణ్

కొత్తకోట, అక్టోబర్29 (ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణం బిసి హాస్టల్ ప్రాంతానికి చెందిన స్వర్గీయ ఏం బుచ్చన్న కుమారుడు ముప్పురి పవన్ కళ్యాణ్ పోస్టల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మంగళవారం భారత దేశ వ్యాప్తంగా జరిగిన రోజ్ గార్ మేళ లో51 వేల ఉద్యోగ నియామకం లో బాగంగా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా చేతుల మీదుగా కొత్తకోట మున్సిపాలిటీ కి చెందిన బిజెపి నాయకులు కొమ్ము భరత్ తో కలిసి పవన్ కళ్యాణ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ప్రచార ఆర్భాటాలు లేకుండానే లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని,ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న యువకుల తల్లి,దండ్రులు కొనియాడారు. హైదరాబాదులోని కింగ్ కోటి లో గల భారతీయ విద్యా భవన్ ఈ కార్యక్రమం జరిగింది.


కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు

## పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అందజేయాలి

### జిల్లా కలెక్టర్ గారికీ వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్,బీజేపీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్స్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అప్పజెప్పాలని గద్వాల మున్సిపల్ బిజెపి, కాంగ్రెస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ సంతోషం కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ బి.యస్.కేశవ్ తో పాటు కాంగ్రెస్ , బీజేపీ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోనీ పేద ప్రజలకు గతంలో డిప్ లక్కీ డిప్ ద్వారా కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వారికి కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా గద్వాల పట్టణంలోని పలు పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కేశవ్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


దీపావళి వేడుకలకు కొలువదేరిన చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారు


దీపావళి ఉత్సవాలకు ముస్తాబైన భాగ్యలక్ష్మి ఆలయం

## దీపావళి వేడుకలకు ముస్తాబైన చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి ఆలయం



చార్మినార్, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) చారిత్రాత్మక చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం దీపావళి వేడుకలకు ముస్తాబయింది. ఆలయ ట్రస్ట్ శశికళ నేతృత్వంలో దీపావళి సందర్భంగా చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరాన్ని అందంగా అలంకరించారు. దీపాలతో శ్రీ భాగ్య లక్ష్మి అమ్మవారు ముస్తాబయింది. మంగలవారం ప్రారంభమైన దీపావళి ఉత్సవాలు గురువారం వరకు కొనసాగనున్నాయి.

## ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంను
# అర్హులకు అందేలా అధికారులుగా మనం కృషి చేద్దాం

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంను అర్హులకు అందేలా అధికారులుగా మనం కృషి చేద్దామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించే సూపరిటెండెంట్లకు, ఎన్యూమినేటర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆర్డిఓలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా ప్రణాళిక అధికారులతో ఇంటిం టి సమగ్ర సర్వే నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ముందుగా నూతనంగా ఈ జిల్లాకు కలెక్టర్ గా రావడం సంతోషం అన్నారు. జిల్లాలో విధులు నిర్వహించడానికి అవ కాశం రావడం, ఈ అవకాశాన్ని నిర్వర్యం చేయకుండా ఇంకా బాధ్యతగా చేయడానికి ప్రత్యేకంగా రాష్ట్ర రాజధానికి అనుకోని ఉన్న మన జిల్లాకు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే తరుణంలో జిల్లా అధికారు లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన బాధ్యతను నిర్వీర్యం చేయకుండా బాధ్యతతో ఉద్యోగం నిర్వహిస్తే ప్రభుత్వంలో వారు పై స్థాయి ఉద్యోగులుగా ఎదుగుతారన్నారు. మన జిల్లాలో ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న ప్రతి పథకంను గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి స్థాయి పౌరులకు అందేలా కార్యచరణ ఏర్పాటు చేసుకోవాల ని తెలిపారు. ప్రతి ఉద్యోగి జిల్లా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వారి బాధ్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి పౌరుడికి సేవకులమై సేవలందించాల న్నారు. ప్రైవేటు ఉ ద్యోంగంలో ఆర్థికంగా ఎంత ఎదిగిన ఒకనొకస్థాయిలో చేసే తప్పులతో ఉద్యోగాల నుండి తొలగి రోడ్డున పడే వ్యవస్థలోకి వెళ్ళిపోతాం అన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగిగా మనకు అందిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా, ఉద్యోగిగా ఏమరపాటుతో, నిర్లక్ష దోరణిలో ఉ ంటే వారికి ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఉద్యోగి తనతోటి ఉద్యోగులతో కలిసి మెలిసి విధులు నిర్వహిస్తూ, జిల్లాలో 100 శాతం టీమ్ వర్క్ తో జిల్లాను అభివృద్ధి చేసే దిశగా తోడ్పడాలని గ్రామ స్థాయి అధికారి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు శ్రద్ధగా పని చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జిల్లాకు ఎలాంటి నిందలు తలపెట్టకుండా బాధ్యతయుతంగా అందరం కలిసి కట్టుగా ఉ ండాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నాణ్యతగల, నిజాయితీగల అధికారిగా జిల్లాలో మెలగాలన్నారు. కలెక్టర్ తన ఉద్దేశంలో జిల్లా ఇప్పుడికే పని చేస్తున్న అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించినందువల్లనే రాష్ట్ర రాజదాని అనుసందనాల్లో విధులు నిర్వహిస్తున్నామని మరో మారు గుర్తు చేశారు. అనంతరం కలెక్టర్ ట్రైనింగ్ లో పాల్గొన్న ఎన్యూమినేటర్, ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఉద్దేశించి కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా , విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా 10 శాతం ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్, ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 56 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉ ండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారిగా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్ లు, ఏంపిడిఓలను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాధమిక డేటాను ఈ నెల 30వ తారీఖు వరకు అందించాలని అన్నారు. అనంతరం పూర్తి స్థాయిలో డేటాను కనీసంగా నవంబర్ 1వ తేదీలోపు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు,తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డి



సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది



## మూలమల్ల ఇంట్లో పెళ్లి బాజాలు

### పెళ్లి కుదిరిన సందర్భంగా జమ్ములమ్మ మొక్కు తీర్చుకున్న మూలమల్ల కుటుంబ సభ్యులు

పెబ్బేరు, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణా పురం గ్రామానికి చెందిన మూలమల్ల కుటుంబంలో పెళ్లి భాజ మోగనుండి. గ్రామానికి చెందిన మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి కుమారుడు కృష్ణ వర్ధన్ రెడ్డి కుమారుడు పెళ్లి ముహూర్తం ఖరారు చేసారు. ఈ సందర్భంగా మంగళవారం ఇంటి ఇలవేల్పు అయిన పెబ్బేరు మండలంలోని శేరిపల్లి జమ్ములమ్మ అమ్మవారికి మొక్కను తీర్చుకోవడం మూలమల్ల వంశీయుల ఆనవాయితి. ఈ పూజ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు మూలమల్ల సత్యనారాయణ రెడ్డి, మూలమల్ల బాల్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మూలమల్ల లోకా రెడ్డి, మూలమల్ల యుగేందర్ రెడ్డి, మూలమల్ల విక్రసింహారెడ్డి, మూలమల్ల జయపాల్ రెడ్డి ,మూలమల్ల రాజేశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి ,దాసరి వెంకట రంగారెడ్డి, దాసరి రాజా వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.







సైబర్ సిటీ విద్యుత్ కార్యాలయంలో జరిగిన దీపావళి పూజల్లో పూజలు చేస్తున్న సిజి ఎం పాండ్యా నాయక్



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన లక్ష్మీ పూజల్లో పాల్గొన్న సీజీఎం పాండ్యా నాయక్ ను సన్మానిస్తున్న ఎస్ ఈ శ్రీరామ్మోహన్



ఏవో కొండారెడ్డిని సన్మానిస్తున్న ఎస్ ఈ శ్రీరామ్మోహన్

# లక్ష్మీదేవి కటాక్షంతో విద్యుత్ సంస్థ లాభాల బాటలో సాగాలి

### సీజీ ఎం పాండ్యా నాయక్


### సర్కిల్ కార్యాలయంలోదీపావళి " విద్యుత్" వెలుగులు

### రాజేంద్రనగర్, సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ కార్యాలయాల్లో ఘనంగా దీపావళి లక్ష్మీ దేవి పూజలు


మెహదీపట్నం/నార్సింగి, అక్టోబర్ 29(ప్రభాత ఉదయం) విద్యుత్ రాజేంద్రనగర్, సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయాల్లో దీపావళి లక్ష్మీదేవి పూజలు ఘనంగా మంగళవారం మెహదీపట్నం నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ సర్కిల్ కార్యాలయాల్లో ఆయా సర్కిల్ కార్యాలయాల సూపర్ అండ్ ఇంజనీర్లు శ్రీరామ్ మోహన్, చంద్రశేఖర్ ల నేతృత్వంలో జరిగిన దీపావళి వేడుకలకు టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ సిజిఎం పాండ్యా నాయక్, జీఎం అంజయ్య లు పాల్గొని లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు దీపావళి పండుగ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకి. అలాంటి పండగ వేళ.. అమ్మవారిని పూజిస్తే చాలు సకల సంపదలు ఇస్తుంది. అమ్మవారు అష్టలక్ష్ముల రూపంలో దర్శనమిస్తారు. ఈ రూపాల్లో అమ్మవారిని దీపావళి వేళ పూజిస్తే మాత్రం అదృష్టం తలుపుతట్టినట్లేనని శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా టి జి ఎస్ పి డి సి ఎల్ ఆర్ఆర్ జోన్ సిజిఎం పాండ్యా నాయక్ మాట్లాడుతూ... లక్ష్మీదేవి కటాక్షం విద్యుత్ సంస్థపై ఉ ండాలని హైందవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే దీపావళి పండుగ తో సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అమ్మవారిని సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసే విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఏ ఓ లోకేశ్వరయ్య, సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ ఎస్ ఏ ఓ ఎంపి రవికుమార్, డివిజనల్ ఇంజనీర్లు ఎం శివశంకర్, డి దామోదర్ రావు, చంద్రశేఖర్, భాస్కర్, బిక్షపతి,అకౌంట్స్ ఆఫీసర్లు కొండారెడ్డి, మురళీ గౌడ్, శేఖర్, మనోహర్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ లు కృష్ణయ్య, చంద్రశేఖర్, గోపి నాగమణి, రాజేష్,ఏ డి ఈ రాజేందర్, చరణ్ లు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధికారులను శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

#### ఇబ్రహీం బాగ్ ఈ అర్ ఓ లో...

గండిపేట మండలం నార్సింగి లోని ఇబ్రహీం భాగ్ విద్యుత్ డివిజన్ కార్యాలయం లో గల ఈఆర్ఓ లో దీపావళి పురస్కరించుకొని లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎం రమేష్ చంద్ర, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (సిఎస్ సి) సైదులు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రాజు, విద్యుత్ ఉద్యోగ సంఘం నేత,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు ఎం భాస్కర్ రెడ్డి, పరబ్రహ్మమూర్తి తదితరులు పాల్గొన్నారు.



దీపావళి పూజల్లో పాల్గొన్న అధికారులు



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన దీపావళి పూజల్లో పాల్గొన్న మహిళ అధికారులు, ఉద్యోగులు



నార్సింగిలోని ఇబ్రహీంబాద్ విద్యు త్ రెవెన్యూ కార్యాలయంలో దీపావళి పూజల్లో పాల్గొన్న డి ఈ రమేష్ చంద్ర



ఇబ్రహీంబాగ్ ఈఆర్ఓ కార్యాలయంలో జరిగిన లక్ష్మీ పూజల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



లక్ష్మీ పూజల్లో భాగంగా దాండియా ఆడుతున్న మహిళా ఉద్యోగులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.